# నువ్వొద్దు.. నీ పాలనొద్దు

- కరెంట్, ధరణిపై కాంగ్రెస్ అక్కసు
- వ్యవసాయన్ని భ్రష్టుపట్టించేలా వ్యాఖ్యలు
- రేవంత్ తీరును తప్పుబడుతున్న రైతులు
- బీఆర్ఎస్ ప్రభుత్వమే కావాలంటూ స్పష్టం



## దళారీల బాధలు తప్పవు..

తెలంగాణ సర్కారు రైతుల కోసం తెచ్చిన ధరణితో శానా బాగుంది. ఇది వచ్చినంక భూమి రిజిస్ట్రేషన్ కోసం దళారులకు పైసా ఇయ్యాల్సిన పని లేకుండా పోయింది. మధ్యవర్తులు లేకుండానే రిజిస్ట్రేషన్లు అయితున్నయ్. పైసల్ ఆన్‌లైన్‌ల కట్టంగనే పని అయిపోతుంది. దళారీలకు డబ్బులిచ్చి మోసపోయే బాధలు తప్పినయ్. భూమి రిజిస్ట్రేషన్‌కు ఇస్తున్న పైసలన్నీ ప్రభుత్వానికి చేరుతున్నయ్. ఎలాంటి సమస్యలు లేకుండా పనులైతు న్నయ్. రైతుల భూములకు రక్షణ కావాలంటే ధరణి ఉండాల్సిందే. ధరణి పోతే దళారుల రాజ్యం వస్తది. ధరణి లేక ముందు రికార్డులన్నీ పట్వారీ చేతిలో ఉండేవి. ఒకరి భూములను మరొకరి పేరుమీద మార్చే వారు. ఇదంతా తెలియకపోతుండే. మనకు అవసరమున్నప్పుడు పోతే ఆ భూమి మరొకరి పేరుమీద ఉంటుం డె. ఇప్పుడు ధరణితో ఎక్కడ ఉన్నా భూ వివరాలను తెలుసుకోవచ్చు. ఇది రైతులకు ఎంతో మేలు చేస్తుంది. మాకు కాంగ్రెస్ వద్దు.. రైతుల క్షేమం కోరే బీఆర్ఎస్ ముద్దు. రైతులమంతా కారు గుర్తుకు ఓటు వేస్తాం.

**- దామోదర్‌రెడ్డి, రైతు, రామకిష్టయ్యపల్లి గ్రామం, ధన్వాడ మండలం**

## భూమికి భద్రత పెరిగింది

ధరణి వచ్చినంక భూమికి భద్రత పెరిగింది. సీఎం కేసీఆర్ ధరణి తీసుకురావడం చాలా మంచిగైంది. ఇంతవరకు భూములు రిజిస్ట్రేషన్ ఇబ్బందిగా ఉండె. భూములు రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే పైరవీకారులు, పట్వారీలను ఆశ్రయించాల్సి వస్తుండే. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. తాసీల్దార్ కార్యాలయలంలో రిజిస్ట్రేషన్లు అవుతుండడంతో సులువుగా ఉంది. గతంలో భూమి రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే రోజంతా రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద ఉండాల్సి వచ్చేది. ఇప్పుడు తాసీల్దార్ కార్యాలయంలో గంట సేపట్లో అయిపోతుంది. రిజిస్ట్రేషన్ అయిన వెంటనే అమ్మిన వారి ఖాతా నుంచి కొన్నవారి ఖాతాలోకి భూమి మార్పిడి జరుగుతుంది. పాస్ పుస్తకం, టైటిల్ పుస్తకం రావాలంటే చాలా సమయం పట్టేది. ఇప్పుడు 15 రోజుల్లో పోస్టులో ఇంటికి వస్తుంది. కాంగ్రెసోళ్లు అధికారంలోనికి వస్తే ధరణి తీసేస్తమంటున్నారు. ధరణి తీసేస్తే మళ్లీ భూమి తగాదాలు తప్పవు. పైరవీకారుల రోజులు మల్లా తీసుకొచ్చేందుకు కాంగ్రెసోళ్లు చూస్తున్నారు. ధరణి కొనసాగాలంటే కాంగ్రెస్‌ను బొందపెట్టాల్సిందే. మళ్లీ కేసీఆర్ సర్కారు రావల్సిందే..

**- బీ.వెంకట్‌రెడ్డి, రైతు, నిడ్డింత గ్రామం, మద్దూర్ మండలం**



## రికార్డులన్నీ తారుమారైతయ్..



తెలంగాణ ప్రభు త్వం రికార్డుల న్నీ ప క్కాగా చేసి రైతులు ఎప్పుడైనా చూసు కునేలా ఆన్‌లైన్‌లో భద్రప ర్చింది. గతం లో పహాణీ, ఆర్‌వోఆ ర్ అన్ని రికార్డుల్లో రాసి ఉంచేవారు. రికార్డులు అవస రం ఉన్నప్పుడు తీయడం, పెట్టడంతో అవి చిరిగిపో యేవి. రికార్డులు మార్పులు, చేర్పులు చేయాలన్నా వాటి ని తీసి మార్చేవారు. ధరణి ఏర్పాటు తరువాత క్రయవిక్ర యాలన్నీ ఆన్‌లైన్‌లోనే కొనసాగుతున్నది. భూమి అమ్మడం, కొనడం అయ్యాక వారం వారంలోగా పట్టాదారు పాసుపుస్తకం ఇంటికే వస్తుంది. దీంతో రైతులు నిశ్చింతగా ఉంటున్నరు. కాంగ్రెస్ పార్టీ వాళ్లు ధరణిని రద్దు చేసి భూమాత పోర్టల్ తీసుకొస్తమని చెప్తున్నరు. వారు తెచ్చే కొత్త పోర్టల్ ద్వారా మళ్లీ రికార్డులన్నీ తారుమారయ్యే అవకాశం ఉంది. ధరణి ఇలాగే కొనసాగించాలి.

**-గొనిపాటి వెంకటేశ్, రైతు, కృష్ణ మండలం, నారాయణపేట జిల్లా**

## ఆఫీసుల సుట్టూ తిరగాల్సిందే..



గతంలో రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతూ నా భూమి వివరాలు చూసుకుంటుంటి. తెలంగాణ వచ్చినకం కేసీఆర్ మాకు అండగా ఉంటూ భూమి వివరాలు సులువుగా తెల్సుకునేందుకు ధరణి తీసుకొచ్చిండు. ఇప్పుడైతే భూమి వివరాలు కావాలంటే నా ఫోన్‌లో ధరణి సైట్ ఓపెన్ చేసి చూసుకోవచ్చు. భూమి భద్రతతో పాటు అధికారుల చుట్టూ తిరిగే పని తప్పింది. ధరణి వచ్చినంక రిజిస్ట్రేషన్ బాధలు తగ్గినయ్. తక్కువ సమయంలో పని పూర్తయితుంది. అప్పుడైతే వారాలకు వారాలు ఆఫీసుల సుట్టూ తిరుగుతుంటిమి. ఇప్పుడైతే 15 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ చేస్తున్నరు. ధరణితో దళారీ వ్యవస్థ కనిపిస్తలేదు. ఇది వచ్చినాకనే రైతులకు భూరికార్డులపై ధైర్యం పెరిగింది. ధరణిని వద్దన్న వాళ్లకు మేమే బుద్ధి చెప్తం. కాంగ్రెస్ నాయకులు అధికారంలో ఉన్నప్పుడు ఏమీ చేయకుండా.. రైతులకు అండగా నిలిచిన కేసీఆర్ పథకాలపై విషంగక్కుతున్నరు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెసోళ్లకు సోయి తెప్పిస్తం. తెలిసి తెలిసి కష్టాలను ఎవరు కొని తెచ్చుకుంటారు. ఏ ఇబ్బందులు లేని కేసీఆర్ పాలననే కావాలి. కాబట్టి కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించుకుంటాం.

**- ఎం.భాస్కర్, రైతు, అడ్డాకుల మండలం, మహబూబ్‌నగర్ జిల్లా**

## ధరణితోనే భూములకు భద్రత



సీఎం కేసీఆర్ రైతుల ఇ బ్బందులను స్వయంగా చూ సిండు గనుకనే ధరణిని తీసు కువచ్చిండు. దీంతో రైతుల జీవితాల్లో వెలుగులు వచ్చిన వి. మా భూములకు ధరణి రక్షణ కవచంగా ఉంది. గతం లో మా భూములు ఇష్టరా జ్యంగా దళారులు, అధికారు లు కుమ్మక్కై ఎవరి పేరు మీద అంటే వారి పేర్లపై ఎక్కించటోళ్లు, పహాణీల కోసం అధికారుల చుట్టూ చెప్పులు అరిగె ల తిరిగేటోళ్లం అయినా ఇచ్చే వారు కాదు. ఇక భూముల రిజిస్ట్రేషన్లు అయితే చెప్పే అవసరం లేదు, నెలలు ఏండు తరబడి తిరిగినా కాకపోవడంతో దళారులు, పట్వారీలకు లంచాలు ఇస్తే కాని పనులు జరిగేవి కావు. ఈ బాధలు అన్ని ఇప్పుడిప్పుడే కుదుట పడుతున్నాం. ఇంతలోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ధరణిని రద్దు చేస్తాం, బంగాళాఖాతంలో వేస్తాం అని అంటున్నారు. నిజంగా వీరికి వ్యవసాయంపై ఏమాత్రం సోయిలేని మాటలు మాట్లాడుతున్నరు. ఇలాంటి వాళ్లను గనుక ఎన్నుకుంటే రైతుల ఆగం కావాల్సిందే.. అందుకే రైతులందరూ సీఎం కేసీఆర్ వెంటనే ఉండాలి. ధరణిని కాపాడుకోవాలి.

**- నరసింహ, రైతు, గోప్లాపురం, పెంట్లవెల్లి మండలం**

## కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట్లోకే..



ధరణి పోర్టల్‌ను తీసివేస్తే భూ ముల రిజిస్ట్రేషన్ కోసం పైర వీకారుల చుట్టూ చక్కర్లు కొట్టాల్సివస్తుంది. పటేల్, పట్వారీలకు లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడు తుంది. ధరణి తీసివేసి బంగాళఖాతంలో పడేయాలి అంటున్న కాంగ్రెస్ పెద్దల ఆ మాటల వెనుక మతాలబు ఎందో ప్రజలకు వివరించాలి. కాంగ్రెసోళ్లకు రైతులంటే ఎందుకం త పగనో అర్థం కావడం లేదు. సీఎం కేసీఆర్ రైతులు పడ్డ ఇబ్బందులను గమనించి అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణి పోర్టల్ తీసుకురావడంతో పనులన్నీ సజావుగా జరుగుతున్నాయి. ఇంత మంచి వ్యవస్థను తీసివేసి దళారీ రాజ్యం చేద్దామని కాంగ్రెసోళ్లు అనుకుంటున్నారేమో, కానీ వాళ్లు అధికా రంలోకి వచ్చేది లేదు సచ్చేది లేదు. వాళ్లు చెప్పే మాటలు నమ్మితే రైతులు నట్టేట ముంచాల్సిందే. ధరణి పోర్టల్‌తో సులువుగా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. ఎలాంటి ఇబ్బందీ లేదు. మళ్లీ కేసీఆర్ రావాలి ధరణి పోర్టల్ ఉండాలి.

**- మహ్మద్ అప్సర్, రైతు, ఆమనగల్లు**

## రైతులను ఆగం చేసేందుకే..



రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమానికి అనేక పథకాలను అందించారు. ప్రభుత్వం నూతనం గా తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌తో భూసమస్యలు తీరిపోయా యి. నిమిషాల వ్యవధిలోనే రిజిస్ట్రేష న్ పూర్తవుతుంది. ధరణి లేనప్పు డు రైతులు ఎన్నో ఇబ్బం దులు పడ్డారు. రాత్రికి రాత్రే పట్టాదా రుల పేర్లను మారుస్తూ అవినీతి అధికారులు సొ మ్ము చేసుకున్నారు. తాసీ ల్దార్ కార్యాలయాలు పైరవీ కారులతో నిండి పోయేది. నిత్యం గ్రామాల్లో భూములకు సంబం ధించిన గొడవలే జరిగేవి. తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్‌తో రైతుల భూములు భద్రంగా ఉన్నాయి. రైతు అనుమతి లేనిదే మరొకరి పేరు మీదికి భూమి మారదు. రైతుల మేలు కోసం తెచ్చిన ధరణిని వద్దని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు. కాంగ్రెస్ నాయకులు రైతులను ఆగం చే సేందుకే ధరణీని రద్దు చేస్తామని పదే పదే ప్రకటిస్తున్నారు. ధరణి రద్దయితే మళ్లీ దళారుల రాజ్యం పుట్టుకొస్తుంది. కాంగ్రెస్ పార్టీని నమ్మితే రైతులు మునగడం ఖాయం.

**- శివయాదవ్, రైతు, చల్లంపల్లి, కడ్తాల్ మండలం**

## కాంగ్రెస్ ప్రభుత్వంలో దళారులదే పెత్తనం



కాంగ్రెస్ ప్రభుత్వంలో దళా రులదే పెత్తనం ఉండేది. మళ్లీ కాంగ్రెస్ వస్తే దళారులను పోషించినట్లే. సీఎం కేసీఆర్ తెచ్చిన ధరణి పోర్టల్ ఎంతో బాగుంది. ఎలాంటి దళారుల ప్రమేయం లేకుండా భూముల రిజి స్ట్రేషన్ల తో పాటు వెంటనే మ్యుటేషన్ అయిపోతుంది. భూముల అమ్మ కాలు ఎంతో సులభతరం అ య్యాయి. ధరణి తోనే భూము లు సరైన భద్రత ఏర్పడింది. గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రిజిస్ట్రేషన్లు, మ్యుటేష న్లు కావాలంటే రైతులు దళారునలు ఆశ్రయిస్తే గాని పని అయ్యేదికాదు. ఇప్పడు ధరణితో ఆ సమస్యలు పూర్తిగా తొలగిపోయ్యా యి. సీఎం కేసీఆర్ ముందు చూపుతో ధరణికి శ్రీకారం చుట్టిండు. ధరణిని యథావిధిగా కొనసాగించాలి.

**- కొమ్మగోని నాగయ్యగౌడ్, రైతు, గొల్లోనిపల్లి, వెల్దండ మండలం**

## రైతుల్లో భయం మొదలైంది...



ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకొచ్చిన ధరణితో రైతుల భూములకు పూర్తి స్థాయిలో రక్షణ ఏర్పడింది. కాంగ్రెస్ అధి కారంలోకి వస్తే ధరణిని రద్దు చేస్తామని చెప్పడం తెలివి తక్కువ ఆలోచన. ధరణిని రద్దు చేస్తే భద్రత కరువై దళారుల రా జ్యం మళ్లీ వస్తుంది. కాంగ్రెస్ పార్టీ కౌలు రైతుల కోసం నూత న చట్టాన్ని తెస్తామని చెబుతున్నారు. కొత్త చట్టంలో కౌలు దారు కాలం తెస్తామని ప్రకటించడంతో పట్టాదారుల్లో భయం మొదలైంది. తాతల కాలం నుండి మేము వ్యవసాయం చేస్తు న్నాం. గతంలో ఎప్పుడు కూడా కౌలు రైతులతో ఒప్పంద పత్రం రాసుకోలేదు. నోటి మాటతోనే కౌలుకి ఇచ్చేవాళ్లం. కాంగ్రెసోళ్లు తెస్తామంటున్న కౌలు చట్టంతో పట్టాదారులకు, కౌలుదారులకు దూరం పెరుగుతుంది. కౌలు ఒప్పంద చట్టంతో భవిష్యత్‌లో అనేక సమస్యలు వస్తాయి. రైతుబంధు పెట్టుబడి సాయాన్ని పట్టాదారుడికి లేదా కౌలు రైతుల్లో ఒకరికే ఇస్తామంటే గొడవలు ప్రారంభమవుతాయి.

**-రవీందర్‌రెడ్డి, రైతు, సాలార్‌పూర్ సర్పంచ్, కడ్తాల్ మండలం**